క్లుప్తంగా

భవన నిర్మాణాలకు ఉత్తమం భారతి సిమెంట్



చిలకలూరిపేట: భవన నిర్మాణాలు శాశ్వతమైనవని, నిర్మాణం కోసం ఉత్తమ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి తయారు చేయబడిన నాణ్యమైన సిమెంటును ఎంపిక చేసుకోవాలని భారతి సిమెంట్స్ మార్కెటింగ్ అసిస్టెంట్ మేనేజర్ పూల సురేష్, సీనియర్ టెక్నికల్ ఆఫీసర్ ఎస్.భవానీశంకర్ సూచించారు. పట్టణంలోని అబ్దుల్ మోమిన్ ఎంటర్ ప్రైజెస్ సహకారంతో భారతి సిమెంట్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో శుక్రవారం భవన నిర్మాణ మేస్త్రీలు, కార్మికులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధునాతన పరిజ్ఞానంతో తయారైన భారతి సిమెంట్‌తో కట్టడాలు పూర్తి నాణ్యతతో దీర్ఘకాలం మన్నేందుకు దోహదపడుతుందన్నారు. సిమెంట్ తయారీకి నాణ్యమైన ముడి సరుకునే తమ కంపెనీ ఎంచుకుంటుందన్నారు. భారతి సిమెంట్ వినియోగించిన కాంక్రీట్‌తో వేసిన శ్లాబులను ఏడు రోజుల అనంతరం తమ కంపెనీ ప్రతినిధులు వచ్చి నాణ్యత పరీక్షలను చేసి మేస్త్రీలు, భవన యజమానులకు నాణ్యతపై వివరిస్తారని చెప్పారు. ఇందుకు సంబంధిత డీలర్ ద్వారా వివరాలు తెలుసుకుని తమ సమాచారం అందిస్తే సరిపోతుందన్నారు. ఈ సందర్భంగా మేస్త్రీల సందేహాలను నివృత్తి చేశారు. సదస్సుకు హాజరైన మేస్త్రీలు, కార్మికులకు రూ. లక్ష చొప్పున ఉచిత బీమా సదుపాయం కల్పించిన బాండ్లను అందజేశారు. కార్యక్రమంలో అబ్దుల్ మోమిన్ ఎంటర్ ప్రైజెస్ ప్రతినిధులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్లలో కాపర్‌వైర్లు చోరీ

నాదెండ్ల: గణపవరం కుప్పగంజివాగు సమీపంలో ఉన్న శ్రీ వీరాంజనేయస్వామి ఎత్తిపోతల పథకం వద్ద ఉన్న రెండు 500 కేవీ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లలో విలువైన సామాగ్రి చోరీకి గురైంది. ఈ మేరకు ఎత్తిపోతల పథకం ఆయకట్టుదారుల అభివృద్ధి సంఘం అధ్యక్షులు బొప్పూడి రామారావు పోలీసులకు ఫిర్యాదు చేశారు. రెండు ట్రాన్స్‌ఫార్మర్లలో ఉన్న విలువైన కాపర్‌వైర్లు, కాపర్ బద్దలు చోరీకి గురయ్యాయన్నారు. చోరీ చేసే సమయంలో విలువైన ఆయిల్ నేలపాలై వృథా అయినట్లు తెలిపారు. ప్రస్తుతం రెండు ట్రాన్స్‌ఫార్మర్లకు మరమ్మతులు నిర్వహించినట్లయితే రూ.2 లక్షల మేర ఖర్చవుతుందని తెలిపారు.


నియోజకవర్గ ముఖచిత్రం

వినుకొండ

- పల్నాడులోని అత్యధిక వెనకబడిన ప్రాంతం
- రాజకీయ చరిత్రలో ప్రత్యేక గుర్తింపు
- విలక్షణ తీర్పునకు వేదిక



గుర్రం జాషువా పురిటిగడ్డ.. మన వినుకొండ


పులుపుల వెంకటశివయ్య


నలబోలు గోవిందరాజులు


భవనం జయప్రద


అవుదారి వెంకటేశ్వర్లు


గంగినేని వెంకటేశ్వరరావు


నన్నపనేని రాజకుమారి


వీరపనేని యలమందరావు


మక్కెన మల్లికార్జున రావు


జి.వి ఆంజనేయులు


బొల్లాబ్రహ్మనాయుడు



సీపీఐ నుంచి గెలుపొందిన వారిలో

1952-1962: పులుపుల వెంకటశివయ్య
1983-85 గంగినేని వెంకటేశ్వరరావు,

కాంగ్రెస్ పార్టీ ..

1962- నలబోలు గోవిందరాజులు
1967-72 భవనం జయప్రద
1989- నన్నపనేని రాజకుమారి
2004- మక్కెన మల్లికార్జునరావు

టీడీపీ:-

1999- వీరపనేని యలమందరావు
2009-14 జీవీ ఆంజనేయులు

వైఎస్సార్ సీపీ..

2019 బొల్లాబ్రహ్మనాయుడు

నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా పురిగడ్డ.. కార్యక్షేత్రం.. మూఢనమ్మకాలపై యుద్ధభేరి మెగించిన ధీరుడు.. కొండ కింద సీతాఫలాలు.. కొతికొమ్మచ్చి ఆటలాడిన వినుకొండను తన ఎండ కథలో వర్ణిస్తాడు. అలాగే వామపక్ష భావజాలానికి పెట్టని కోటగా కొనియాడబడిని కొండ.. ఎందరో మరెందరో మహనీయులను ముద్దడిన గడ్డ పల్నాటి గడ్డ.

వినుకొండ చరిత్ర..

సీతజాడ విని జటాయువు పక్షి రావణాబ్రహ్మతో పోరాడి ప్రాణాలు విడచిన స్థలం విన్నకొండ రాను రాను వినుకొండగా పేరుగాంచింది. వినుకొండ అనేక మంది కవులు, కళాకారులు, రాజకీయ ఉద్ధండులు జన్మించిన స్థలం. వినుకొండలో బ్రిటీష్ వారు నిర్మించిన భవనాల్లోనే ఇప్పటికి అనేక ప్రభుత్వ కార్యాలయాలున్నాయి. ఆధ్యాత్మికంగా కూడా పేరు ప్రఖ్యాతులు గాంచింది. వినుకొండలోని కొండపైన వెలసి రామలింగేశ్వరుని దేవాలయం శ్రీరాముని కాలంలో ప్రతిష్ఠించినట్లు చరిత్రకారులు చెబుతున్నారు. పట్టణంలోని గుంటి అంజనేయస్వామి దేవాలయం, పాతశివాయం, కమలేశ్వరాలయం, గమిడి ఆంజనేయస్వామి దేవాలయాలకు వందల ఏళ్ల చరిత్ర ఉంది.

గుర్రం జాషువా పుట్టిన గడ్డ

ప్రపంచంలో ఏ మూల కవుల ప్రస్థావన వచ్చినా.. గుర్రం జాషువా పేరు వినపడగానే వినుకొండ గుర్తుకు రావటం సహజం. గుర్రం జాషువా వినుకొండ పక్కనే ఉన్న చాట్రగడ్డపాడులో జన్మించారు. సమాజంలోని అస్పృశ్యత, అంటరానితనంపై తనదైన శైలిలో కవితలు రాసి ప్రఖ్యాత కవిగా గుర్తింపు తెచ్చుకున్నారు. ఆయన సత్యహరిశ్చంద్ర నాటకంలో రాసిన కాటి సీను పద్యాలు ప్రపంచవ్యాప్తంగా పేరు సంపాదించి పెట్టాయి. అంతటి ఘన చరిత్ర కల్గిన గుర్రం జాషువా ఈ ప్రాంత నుంచి ఎమ్మెల్సీగా ఎన్నిక కావడం విశేషం.

వినుకొండలో పారిశ్రామిక పరంగా 40 కందిపప్పు మిల్లులు ఉన్నాయి. ఇందులో వేలాదిమంది కార్మికులు పనిచేస్తున్నారు. కోట్లాది రూపాయల వ్యాపారంతో పాటు ప్రభుత్వానికి కూడా రేషన్ కోసం కందిపప్పును సరఫరా చేస్తున్నారు. స్థానిక ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు 2017లో వల్లభ డెయిరీని వినుకొండలో ప్రారంభించారు. ఈ డెయిరీలో తయారయ్యే పాల పదార్థాలు దేశవ్యాప్తంగా సరఫరా జరుగుతున్నాయి. ప్రత్యక్షంగా, పరోక్షంగా 10 వేల మంది కార్మికులు డెయిరీలో పనిచేస్తూ ఉపాధి పొందుతున్నారు.

రాజకీయపార్టీల చరిత్ర..

వినుకొండ నియోజకవర్గం 1952లో ఏర్పడింది. తొలి నుంచి కమ్యూనిస్టుల కంచుకోట. ఎక్కువ సార్లు కమ్యూనిస్టులు, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులే ఎమ్మెల్యేలుగా గెలిచారు.

- తొలిసారిగా పులుపుల వెంకటశియ్య 1952 నుంచి 1962 వరకు రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచారు.
- 1962 కాంగ్రెస్ పార్టీ నుంచి నుంచి నలబోలు గోవిందరాజులు గెలుపొందారు. 1967, 72లో కాంగ్రెస్ పార్టీకి చెందిన భవనం జయప్రద రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు.
- 1983, 1985లో గంగినేని వెంకటేశ్వర రావు సీపీఐ తరఫుల్యేగా గెలుపొందారు.
- కాంగ్రెస్ పార్టీ కి చెందిన నన్నపనేని రాజకుమారి 1989లో, మక్కెన మల్లికార్జునరావు 2004లో ఎమ్మెల్యేలుగా గెలుపొందారు.
- తెలుగుదేశం పార్టీకి చెందిన వీరపనేని యల్లమందరావు, 1994, 1999,లో గెలుపొందగా జీవీ ఆంజనేయులు 2009, 2014 నుంచి ఎమ్మెల్యే అయ్యారు. వినుకొండ నియోజకవర్గం నుంచి 1972 భవనం జయప్రద మంత్రిగా ఒకటిన్నర ఏళ్లు పనిచేశారు. తర్వాత కాలంలో నన్నపనేని రాజకుమారి ప్రభుత్వ చీఫ్ విప్‌గా క్యాబినెట్ హోదాలో పనిచేశారు.

నాన్ డీబీటీ పథకాలు

గోరుముద్ద	22652	22,44,13,364
హౌస్ సైట్స్	8759	119,17,50,000
జగనన్న తోడు	7213	13,42,98,847
రైస్ కార్డులు	92153	201,29,90,132
ట్యాబ్‌లు	3264	4,31,56,608
విద్యా కానుక	23906	169780412
వైఎస్సార్‌సంపూర్ణపోషణ	6408	12,00,21,840

నాన్ డీబీటీ ద్వారా మొత్తం 1,64,355 మంది లబ్ధిదారులకు రూ.3,89,64,11,203లు అందజేశారు. డీబీటీ, నాన్ డీబీటీ ద్వారా మొత్తం 6,61,110 మంది లబ్ధిదారులకు రూ.16,63,99,21,372లు ప్రభుత్వం ద్వారా అందజేశారు.

ఎవరినైనా ఆదరించే తత్వం..

వినుకొండ నియోజకవర్గ ప్రజలకు రాజకీయ అవగాహన కలిగిన వారుగా పేరుంది. ఈ నియోజకవర్గం ఏర్పడిన నాటి నుంచి ఏ ఒక్కరూ రెండు సార్లకు మించి గెలిచిన దాఖలాలు లేవు. సామాన్య రాజకీయ చరిత్ర ఉన్నవారిని కూడా ఎమ్మెల్యేలుగా గెలిపించిన ఘనత ఇక్కడి ప్రజలకు ఉంది. ఇక్కడ గ్రామస్థాయి నుంచి లీడర్‌గా ఎదిగిన మక్కెన మల్లికార్జునరావు ఎమ్మెల్యేగా గెలుపొందారు. వైద్య వృత్తిలోఉన్న వీరపనేని యల్లమందరావును రెండు సార్లు గెలిపించారు. నన్నపనేని రాజకుమారి, భవనం జయప్రద వంటి స్థానికేతలరులకు విజయం అందించారు. 2019 ఎన్నికల్లో పారిశ్రామిక వేత్తగా స్థిరపడిన స్థానిక నాయకుడు బొల్లా బ్రహ్మనాయుడును అఖండ మెజార్టీతో వినుకొండ ప్రజలు ఎమ్మెల్యేను చేశారు.

ఓటర్ల మొత్తం:	2,60,306	జనాభా: 3,35,584
పురుషులు:	1,29,520	1,66,594
స్త్రీలు :	1,30,764	1,68,990
ఇతరులు :	22	

డీబీటీ ద్వారా ప్రజలకు అందిన సంక్షేమ పథకాలు

పథకం	లబ్ధిదారులు	నగదు(కోట్లలో)
ఆసరా	43171	92,99,13,769
అమ్మఒడి	39621	162,96,83,044
అమ్మఒడి (అదర్స్)	34942	8,98,28,000
అర్చకులు	110	5,50,000
చేదోడు	1,311	2,48,50,000
కోవిడ్ అసిస్ట్	83094	8,30,94,000
క్రాప్ ఇన్సూరెన్స్	15597	20,63,34,581
ఈబీసీ నేస్తం	5973	16,29,00,000
హౌసింగ్	3898	27,89,71,871
ఇన్‌పుట్ సబ్సిడీ	485	42,15,697
జగనన్న తోడు	4635	22,31,743
జగనన్న వసతి దీవెన	18,022	20,52,78,636
జగనన్న విద్యాదీవెన	20,672	57,33,07,493
పింఛన్లు	46,876	442,61,73,250
రైతు భరోసా	50,527	235,41,43,800
సున్న వడ్డీ పంట రుణాలు	10,756	3,69,79,639
సున్న వడ్డీ	68,041	12,75,07,144
వాహన మిత్ర	1,535	4,48,40,000
వైఎస్సార్ ఆరోగ్య ఆసరా	12,212	8,33,76,950
వైఎస్సార్ ఆరోగ్య శ్రీ	17460	63,35,25,804
వైఎస్సార్ బీమా	677	110854998
వైఎస్సార్ చేయూత	14759	65,65,98,750
కాపు నేస్తం	2009	6,74,25,000
పాస్టర్లు	244	12,20,000
కల్యాణమస్తు	49	42,50,000
నేతన్న నేస్తం	49	39,36,000
లా నేస్తం	23	13,80,000
మత్స్యకార భరోసా	5	1,60,000
ఇమామ్‌సా	2	10,000

డీబీటీ ద్వారా మొత్తం 4,96,755 మంది లబ్ధిదారులకు రూ.12,74,35,10,169లు అందజేశారు.


వినుకొండ ఘాట్ రోడ్డు నిర్మాణం ఇలా... (ఫైల్)

జగనన్న పాలనలోనే పేదల అభ్యున్నతి

- టీడీపీ పెత్తనందార్ల పార్టీ
- ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు
- వేర్వేరు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం

శావల్యాపురం: పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటు పడేది వైఎస్సార్ సీపీ మాత్రమేనని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. ఈనెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా మండలంలోని కనమర్లపూడి, శావల్యాపురం, పోట్లూరు, కృష్ణాపురం, తుమ్మలకుంట, కొత్తలూరు తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా బొల్లా మాట్లాడుతూ పేదరిక నిర్మూలనకు పేదల సంక్షేమ పథకాలు అందాలంటే ప్రజల ఆశీస్సులతో పాటు అఖండ మెజార్టీతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించాలన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు జోడు గుర్రాల వలే పనిచేయించే సత్తా కల్గిన పార్టీ వైఎస్సార్ సీపీ అన్నారు. అర్హత కల్గియున్న వారందరికీ సంక్షేమ పథకాలు పార్టీలకు కులమతాలకు అతీతంగా మంజూరు చేసినట్లు తెలిపారు. పేదల పార్టీ వైఎస్సార్ సీపీ అని పెత్తనందార్ల పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు. చంద్రబాబు నాయుడు గతంలో 600 హామీలు ఇచ్చాడని వాటిని అమలు చేయటంతో పూర్తిస్థాయిలో విఫలం అయ్యాడన్నారు. రైతులకు రుణమాఫీ చేస్తామని మోసపూరిత మాటలు చెప్పి పూర్తిస్థాయిలో చేయకుండానే రైతులను నట్టేట ముంచేశారన్నారు. మళ్లీ నూతన పథకాల పేరుతో ప్రజలను మోసం చేయడానికి చంద్రబాబు నాయుడు అబద్ధాలు చెప్పి అధికారం కోసం అగచాట్లు పడుతున్నారని ఎద్దేవా చేశారు. ప్రజల బలం ఉన్న వారే నాయకుడు అవుతారన్నారు. అలాంటి ప్రజాదరణ కల్గిన నాయకుడు సీఎం జగన్‌మోహన్ రెడ్డి దక్కుతుందన్నారు. విద్య, వైద్యం తదితర సంక్షేమ పథకాలు ద్వారా పేదలందరూ అభ్యున్నతికి పాటు పడుతున్న ఏకైక ప్రభుత్వం వైఎస్సార్ సీపీ అన్నారు. టీడీపీ నాయకులు మాటలు చెప్పటం మినహా అభివృద్ధి చేయటం చేతకాదన్నారు. టీడీపీకి ఓటు వేస్తే ప్రస్తుతం పేదలకు అందుతున్న సంక్షేమ పథకాలు నిలుపుదల అవుతాయన్నారు. మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు తన 10 సంవత్సరాల పరిపాలనలో నియోజకవర్గంలో ప్రజలు చెప్పుకో తగిన అభివృద్ధి పనులు చేయలేకపోవటం సిగ్గు చేటన్నారు. రానున్న సార్వత్రిక ఎన్ని కల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎంపీ అభ్యర్థి అనిల్‌కుమార్ యాదవ్, ఎమ్మెల్యేగా నన్ను నియోజకవర్గ ప్రజలు అఖండ మెజార్టీతో గెలిపించాలన్నారు. అనంతరం శావల్యాపురం మాజీ సర్పంచ్ జుజ్జురి ఐరామమూర్తి ఇటీవల పార్టీలో చేరిన సందర్భంగా ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.


శావల్యాపురం మాట్లాడుతున్న బ్రహ్మనాయుడు


కుటుంబ సభ్యులకు హారతిపడుతున్న గ్రామస్తులు

కుటుంబ సభ్యుల ప్రచారం

వినుకొండ(నూజెండ్ల): సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు గెలుపును కాంక్షిస్తూ ఆయన కుటుంబ సభ్యులు వినుకొండ మండలం ఉమ్మడివరం గ్రామంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ ఎమ్మెల్యే బొల్లా వినుకొండ నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని కరపత్రాల రూపంలో అందజేశారు. బ్రహ్మనాయుడు కుమార్తె మణికుమారి, అల్లుడు గంగాధర్ ప్రచారంలో పాల్గొన్నారు.

బొల్లాను మరోసారి గెలిపించాలి

ఈపూరు: సార్వత్రిక ఎన్నికల సందర్భంగా మండలంలోని ఇనిమెళ్ల గ్రామంలో ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు గెలుపును ఆకాంక్షిస్తూ వైఎస్సార్ సీపీ యువనేత బొల్లా గిరిబాబు ఎన్నిక ప్రచారాన్ని శుక్రవారం నిర్వహించారు.

సంక్షేమ ప్రభుత్వాన్ని గెలిపించండి

బొల్లాపల్లి: సార్వత్రిక ఎన్నికల ప్రచార యాత్రలో భాగంగా ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు మండలంలోని రేమిడిచర్ల, మాలపాడు, బండ్లమోటు, వెల్లటూరు గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. వైఎస్సార్ సీపీ అభ్యర్థుల గెలుపు కోసం ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి జేజేలు పలుకుతున్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ఈ ఐదేళ్లల్లో చేసిన సంక్షేమ అభివృద్ధి గురించి వివరిస్తూ ముందుకు సాగారు.

'ఉమ్మడి'గా కదలివచ్చి...



ఉమ్మడివరం గ్రామంలో వైఎస్సార్ సీపీ శ్రేణులు ఉమ్మడిగా కదలివచ్చి పెద్ద ఎత్తున చేపట్టిన ప్రచారం అందరిలోనూ జోష్ తెచ్చింది. పార్టీ అభిమానులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు జెండాలు చేతపట్టుకుని నృత్యాలు చేస్తూ ప్రచారం సాగించారు. జగనన్న పాలనలో అందిన పథకాలు, ఒనగూరిన లబ్ధి వారు కరపత్రాల రూపంలో అందజేస్తూ ముందుకు సాగారు.

-వినుకొండ (నూజెండ్ల)

టీడీపీకి ఓటేస్తే సంక్షేమ పథకాలు గల్లంతు

- వైఎస్సార్‌సీపీ చిలకలూరిపేట ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివనాగమనోహర్
- పార్టీ నాయకులతో కలిసి ముమ్మరంగా ఎన్నికల ప్రచారం

యడ్లపాడు: కూటమి నేతలు చంద్రబాబు, పవన్‌ల మాటలు నమ్మి టీడీపీకి ఓటేస్తే సంక్షేమ పథకాలన్నీ గల్లంతవుతాయని వైఎస్సార్‌సీపీ చిలకలూరిపేట ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివనాగ మనోహర్ నాయుడు చెప్పారు. మండలంలోని సొలస గ్రామంలో శుక్రవారం రాత్రి ఆయన పర్యటించారు. పార్టీ నాయకులు కావటికి బ్రహ్మరథం పట్టారు. గ్రామంలోని వృద్ధుల్ని, దివ్యాంగుల్ని, మహిళలను ఆప్యాయంగా పలకరిస్తూ స్థానిక సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం ప్రచార విజయరథంపై పార్టీ శ్రేణులతో ఎక్కి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా కావటి మనోహర్ నాయుడు మాట్లాడుతూ యుగయుగాల నుంచి పెత్తందార్ల చేతుల్లోనే అధికారం ఉందని, తరతరాలుగా వారి వారసత్వంలోనే అది కొనసాగుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ పెత్తందారీ వ్యవస్థకు స్వస్తి పలకాలన్నారు. భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఇచ్చిన హక్కుల్ని పేదలందరికీ దక్కేలా చేసి వారి తలరాతల్ని మార్చేసిన ఘనుడు సీఎం జగన్ అన్నారు. గడిచిన ఐదేళ్ల పాలనలో తమ అవసరాలకో.. ప్రభుత్వ పథకాల లబ్ధి కోసమో గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు ఏనాడైనా పెత్తందార్ల వద్దకు వెళ్లి చేతులు కట్టుకుని అభ్యర్థించుకున్న సందర్భం ఒక్కటైనా ఉన్నదేమో గుర్తు చేసుకోవాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల ప్రజలందరి అభ్యున్నతే సీఎం జగన్ ఏకైక ఎజెండా అన్నారు. ఆయా వర్గాలకు రాజకీయ, సామాజిక, ఆర్థిక పరమైన అభివృద్ధిని సాధించేలా చేయడమే వైఎస్సార్ సీపీ లక్ష్యమని తెలిపారు. సచివాలయం వలంటీర్ల ఏర్పాటు చేసి నేరుగా మీ ఇంటి ముంగిటికే సంక్షేమ పాలను తీసుకువచ్చిన గొప్ప నాయకుడు సీఎం జగన్ అని కొనియాడారు. కూటమి పేరితో వచ్చే టీడీపీ పెత్తందార్ల వ్యవస్థకు స్వస్తి పలకాలన్నారు. ప్రగతి సారధి జగనన్నకే పట్టం కట్టాలన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై తమ రెండు ఓట్లు వేసి నరసరావుపేట ఎంపీ అభ్యర్థి పి.అనిల్‌కుమార్ యాదవ్, చిలకలూరిపేట ఎమ్మెల్యేగా తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు ఘంటా శంకర్, మాజీఎంపీపీ ఎంవీబాలచంద్రారెడ్డి, ఎంపీపీ ఝాన్సీ సాగర్, గ్రామపార్టీ అధ్యక్షుడు పాలూరి శ్రీనివాసరెడ్డి, నాయకులు మద్దురి శివరామ కోటిరెడ్డి, సంజీవ రెడ్డి, రాజశేఖరరెడ్డి, బాపతు ఎరుగూటి వేణుగోపాలరెడ్డి, బ్రహ్మరెడ్డి, నాగిరెడ్డి, గుండ్లకుంట కోటిరెడ్డి, నాగార్జునరెడ్డి, సుంకిరెడ్డి పుల్లారెడ్డి ఎస్టీ, ఎస్సీ, మైనార్టీ విభాగాల నాయకులుపాల్గొన్నారు.

శాలివాహనుల అభ్యున్నతి వైఎస్సార్ సీపీతోనే

చిలకలూరిపేట: శాలివాహనుల్ని, వడియరాజుల్ని ఎస్టీ జాబితాలో చేర్చి వారికి రిజర్వేషన్ కల్పించి ఆదుకుంటామని 2014 ఎన్నికల సమయంలో టీడీపీ అధినేత చంద్రబాబు అబద్ధపు హామీలిచ్చి వంచించారని వైఎస్సార్‌సీపీ చిలకలూరిపేట ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివనాగ మనోహర్ నాయుడు విమర్శించారు. పట్టణంలోని బ్యాంకు కాలనీలో కుమ్మర, శాలివాహన, ప్రజాపతుల సంఘం నియోజకవర్గ స్థాయి ఆత్మీయ సమావేశం శుక్రవారం జరిగింది. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కావటి మనోహర్ నాయుడు మాట్లాడుతూ చంద్రబాబు కుమ్మర్లను, వడియ రాజులను ఎస్టీ జాబితాలో చేర్చుతామంటూ వారిని ఓటు బ్యాంకుగా మలుచుకొని దారుణంగా వంచించారని వెల్లడించారు.


ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న కావటి మనోహర్ నాయుడు


సొలసలో ప్రచారం చేస్తున్న కావటి మనోహర్ నాయుడు

బాబు హయాంలో బీసీలకు ప్రాధాన్యత లేదు

కార్యక్రమంలో పాల్గొన్న ఏపీ మత్స్యకార కార్పొరేషన్ చైర్మన్ కొండూరు అనిల్‌బాబు మాట్లాడుతూ 2019కి ముందు బీసీలకు రాష్ట్రంలో ఎలాంటి ప్రాధాన్యత లేదన్నారు. ఆ తర్వాత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టాక బీసీల్లోని వివిధ కులాలకు ప్రాధాన్యత నిస్తూ 56 కార్పొరేషన్లను ఏర్పాటు చేసి వారి అభ్యున్నతికి కృషి చేశారన్నారు. 75 ఏళ్ల భారతావనిలో బీసీల సంక్షేమం అభ్యున్నతికి పూనుకుంది వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం మాత్రమే అన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఏపీ కుమ్మర యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు గొల్లపల్లి లలిత్ ప్రజాపతి మాట్లాడుతూ సుదీర్ఘ కాలంగా టీడీపీ ప్రభుత్వం కుమ్మర్లను ఓటు బ్యాంకుగా మాత్రమే వాడుకొని వారి అభ్యున్నతిని పట్టించుకోలేదన్నారు. కార్యక్రమంలో కొమరవల్లిపాడు సొసైటీ చైర్మన్ కొండవీటి ఆంజనేయులు, నియోజకవర్గ శాలివాహన సంఘం అధ్యక్షులు, నిడమానూరి హనుమంతరావు, కోశాధికారి ప్రత్తిపాటి నాగరాజు, నుదురుపాడు గ్రామ సర్పంచ్ గొట్టం చౌడయ్య ప్రసంగించిన వారిలో ఉన్నారు. అనంతరం మాజీ కౌన్సిలర్ నాంపల్లి పూర్ణిమ, చెంఫీజ్ ఖాన్‌పేట మాజీ ఎంపీటీసీ సభ్యులు చాతరాజుపల్లి శ్రీనివాసరావు సంఘం నాయకులతో కలిసి కావటిని సన్మానించి తమ సంపూర్ణ మద్దతును తెలిపారు.

చంద్రబాబు.. మేమేం తప్పు చేశామయ్యా?

- ఎందుకిలా మమ్మల్ని వేధిస్తున్నావంటూ అవ్వా తాతల ఆవేదన
- పింఛన్ల కోసం బ్యాంకుల వద్ద పడిగాపులు

నాదెండ్ల: మేమేం తప్పు చేశామయ్యా చంద్రబాబు, మమ్మల్ని ఇలా వేధిస్తున్నావు... మండుతున్న ఎండలో ఇల్లు దాటాలంటేనే కష్టంగా ఉంది, మా జీవనభృతికి ఉపయోగపడే పింఛను సొమ్ము తీసుకునేందుకు గంటలు గంటలు బ్యాంకుల వద్ద పడిగాపులు కాస్తున్నాం... ఒళ్ళు కాలిపోతున్న ఎండలో గొంతెండి అల్లాడుతున్నాం... నీ ఎన్నికల కోసం మమ్మల్ని ఇలా వేధించుకు తినడం న్యాయమేనా చంద్రబాబు అంటూ అవ్వాతాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నాదెండ్ల మండల పరిధిలో 16 సచివాలయాల పరిధిలో 9715 మంది వైఎస్సార్ పెన్షన్ కానుక – సామాజిక భద్రతా పెన్షన్‌దారులుండగా, వీరికి ప్రతినెలా రూ.2,88,54,000లు పంపిణీ చేస్తున్నారు. పింఛన్ల పంపిణీ ప్రారంభమై మూడు రోజులైన పలువురు అవ్వాతాతలకు పింఛను సొమ్ము అందక నానా అగచాట్లు పడుతున్నారు. కొందరికి మాత్రమే ఇళ్ల వద్దకు వచ్చి సచివాలయ సిబ్బంది పింఛన్లు ఇచ్చినా, మరికొంతమంది బ్యాంకుల చుట్టూ, సచివాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సి వస్తోంది. బ్యాంకు వద్దకు వెళ్తే నగదు జమకాలేదని చెబుతున్నారు. సచివాలయం వద్దకు వెళ్తే బ్యాంకులోనే పడ్డాయి, ఇక్కడ మాకు చూపిస్తున్నాయంటూ వారు చెబుతుండటంతో అవ్వాతాతలు అయోమయానికి గురౌతున్నారు.


గణపవరం ఎస్‌బీఐలో పింఛను సొమ్ము తీసుకునేందుకు క్యూలో నిల్చున్న లబ్ధిదారులు

తలుపుతట్టి పింఛను చేతికిచ్చేవారు



మాది గణపవరం. మసీదు బజారులో నివాసం ఉంటా. ప్రతి నెలా 1వ తేదిన మా సచివాలయ వలంటీర్ సుజాత ఉదయాన్నే తలుపుతప్పి పింఛను సొమ్ము చేతిలో పెట్టేది. ఏప్రిల్ నుంచి మాకు ఈ తిప్పలు తప్పడం లేదు. ఎస్‌బీఐ ఖాతాలో నగదు పడ్డాయని చెప్పారు. నా ఖాతా చిలకలూరిపేటలో బ్యాంకులో ఉండటంతో ఎండతో అక్కడకు వెళ్లాల్సి వచ్చింది.

-షేక్ ఖాశిం, వృద్ధాప్య పింఛను లబ్ధిదారు, గణపవరం

ఎందుకు మాకీ తిప్పలు



నేను గణపవరం జిల్లా పరిషత్ క్వారీ వద్ద నివాసం ఉంటా. నా పింఛను సొమ్ము బ్యాంకు ఖాతాలో జమ చేశామని చెప్పారు. బ్యాంకు వద్దకు వెళ్తే చాలా మంది ఉన్నారు. బ్యాంకు ఖాతాలో జమ య్యాయో లేదో తెలుసుకోలేకపోయా. ఆ పింఛను సొమ్ముతోనే నాకు జరుగుబాటు అయ్యేది. మేమేం తప్పు చేశామని మాకీ తిప్పలు.

-వరిగళ్ళ ఆదెమ్మ, పింఛను లబ్ధిదారు.

రోజువారీ కూలి పోయింది



నాకు రెండేళ్ల క్రితం నుంచి వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో పింఛను తీసుకుంటున్నా. అప్పటి నుంచి ప్రతి నెలా వలంటీర్ ద్వారా పెన్షన్ సొమ్ము అందుతున్నది. రెండు నెలల నుంచి తమ వ్యవస్థలు అన్నీ ఇన్నీ కావు.

-గడిదాసు లలితమ్మ

క్లుప్తంగా

టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలోకి..



రొంపిచర్ల: మండలంలోని వి.రెడ్డిపాలెం గ్రామానికి చెందిన ఇరువురు నాయకులు శుక్రవారం సొంతగూటికి చేరారు. రెడ్డిపాలెం గ్రామానికి చెందిన జి. జయరామిరెడ్డి, ఎస్. అశోక్ రెడ్డిలు ఇటీవల తెలుగుదేశం పార్టీలో చేరారు. తిరిగి వారిరువురు తెలుగుదేశం పార్టీకి రాజీనామా చేసి ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి సమక్షంలో అన్నవరం గ్రామంలో వైఎస్సార్ సీపీలో చేరారు. వారు మాట్లాడుతూ ఆ పార్టీలో ఇమడలేక పోయామన్నారు. జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ కార్యక్రమాలన్నీ కొనసాగాలంటే రెండవ పర్యాయం జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కురుగుంట శ్రీనివాస రెడ్డి, రెడ్డిపాలెం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా గంగమ్మతల్లి ఆలయ వార్షికోత్సవం

నరసరావుపేట రూరల్: వల్లప్పచెరువు వద్ద వేంచేసియున్న శ్రీ గంగమ్మ తల్లి దేవస్థానం వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మహిళలు అమ్మవారికి పొంగళ్లు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు. ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ కన్వీనర్ గోగుల శంకరమ్మ, వైఎస్సార్ సీపీ విద్యార్థి విభాగం రీజనల్ కన్వీనర్ గోగుల మనోహర్ పాల్గొన్నారు.

జొన్నలగడ్డలో ఎన్నికల కార్యాలయం ప్రారంభం

నరసరావుపేట రూరల్:మండలంలోని జొన్నలగడ్డలో వైఎస్సార్‌సీపీ ఎన్నికల కార్యాలయాన్ని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈనెల 13వ తేదీన జరిగే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి, ఎంపీ అభ్యర్థి పి.అనిల్‌కుమార్ యాదవ్‌లకు మద్దతుగా నిలవాలన్నారు. రాష్ట్రంలో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగాలంటే సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందని చెప్పారు. ప్రతి ఇంటికీ సంక్షేమాన్ని అందించిన జగన్‌ను గెలిపించుకునేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. సర్పంచ్ కుందాచిన్నా, మాజీ సర్పంచ్ దొండెటి అప్పిరెడ్డి, ఉప సర్పంచ్ శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

ఇద్దరు నిందితుల అరెస్ట్

నరసరావుపేట టౌన్: అక్రమ మద్యం కేసులో ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి 16 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో సీఐ నయనతార శుక్రవారం తెలిపారు. చిత్రాలయ టాకీస్ సెంటర్‌లో తనిఖీలు నిర్వహించి అక్రమంగా మద్యం కలిగిన సీతనబోయిన నాగశేషు, సత్తార్ లను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి నిందితులను కోర్టులో హాజరు పరిచినట్లు సీఐ పేర్కొన్నారు.

బ్యాంకుల్లో పండుటాకుల ఆపసోపాలు

- పింఛన్‌దార్లతో కిక్కిరిసిన వలు బ్యాంకులు
- పింఛన్ డబ్బుల కోసం వేర్వేరు గ్రామాల నుంచి పట్టణానికి రాక
- చంద్రబాబు నాయుడి నిర్వాహకంపై శాపనార్థాలు
- మంచి వ్యవస్థను పాడుచేశాడంటూ తిట్ల దండకం
- ఇళ్లకు వచ్చి పింఛను అందజేస్తేనే బాగుంటుందని సూచన



పింఛన్‌దార్లతో కిక్కిరిసిన పాతపోలీసుస్టేషన్ రోడ్డులోని స్టేట్‌బ్యాంకు ఆఫ్ ఇండియా మెయిన్ బ్రాంచ్



పాత పోలీసుస్టేషన్‌రోడ్డులోని ఎస్‌బీఐ మెట్లు అతికష్టం మీద ఎక్కి వస్తున్న వృద్ధురాలు

నరసరావుపేట: మాకు వలంటీర్లే కావాలి.. హాయిగా ఇన్నాళ్లు ఇళ్లకే వచ్చి ఇచ్చారు... ఇప్పుడు సచివాలయాలు, బ్యాంకులకు వచ్చి తీసుకోవాలంటే రాలేక చస్తున్నామని పలువురు సామాజిక భద్రతా పింఛన్‌దారులు వాపోయారు. శుక్రవారం పలు మండలాల నుంచి వచ్చిన పింఛన్‌దార్లతో పట్టణంలోని పలు జాతీయ బ్యాంకులు కిక్కిరిసి పోయాయి. అసలే ఎండాకాలం. సుమారు 42 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైన పరిస్థితుల్లో బ్యాంకుల్లో ఏసీలు ఉన్నా జనాలు అధికంగా రావటంతో అవి పనిచేయలేదు. చెమటలు పట్టి ప్రతి ఒక్కరికీ విసుగు పుట్టించాయి. దీంతో పాటు డబ్బులు తీసుకోవాలంటే అనేక షరతులు బ్యాంకువారు పెట్టడంతో ఆగ్రహావేశాలకు గురయ్యారు. చంద్రబాబు అండ్ కో చేసిన పనితో వలంటీర్లను ఎన్నికల కమిషన్ పక్కన పెట్టిన విషయం విదితమే. ఈనెల డీబీటీ ద్వారా కొంతమంది, మరికొంతమందికి ఇళ్లకు వచ్చి పింఛన్ అందజేసే సౌలభ్యాన్ని ప్రభుత్వం కల్పించింది. మొదటి రెండురోజుల్లోనే ప్రభుత్వం జిల్లాలోని లబ్ధిదారుల్లో 95 శాతం మందికి పింఛన్ సొమ్ము స్వయంగా అందజేయటం, లేదా వారి ఖాతాలకు జమ చేయటం చేసింది. తమ ఖాతాల్లో పడిన పింఛన్ సొమ్ము స్వీకరించేందుకు పట్టణంలోని అనేక బ్యాంకులకు ఖాతాదారులు క్యూ కట్టారు. బ్యాంకు సిబ్బంది వారికి ఓపికగా ఖాతాలో డబ్బులు పడింది, లేనిది చెబుతున్నారు. రెండు, మూడు బ్యాంకు ఖాతాలు ఉన్న వారికి మాత్రం తమ డబ్బులు ఎక్కడ పడ్డాయో తెలుసుకోవటం కష్టంగా మారింది. ఎర్రటి ఎండలో బ్యాంకులకు తరలిరావటం పండుటాకులకు కత్తిమీద సాములా మారింది. ఏ ఆధారంలేని వారి పరిస్థితి మరీ ఘోరంగా ఉంది. ఇన్నాళ్లు ఒకటీ, రెండు తేదీలకే వలంటీర్లు ఇళ్లకే వచ్చి సొమ్ము అందజేస్తుండటంతో ఏ కష్టం తెలియని వృద్ధులు, మహిళలు ఇప్పుడు పింఛన్ సొమ్ము పొందాలంటే ఇంత కష్టపడాలా అనేది వారికి అవగతమౌతోంది. దీంతో వారు తమకీ కష్టం తెచ్చిపెట్టిన చంద్రబాబు నాయుడుపై శాపనార్థాలు పెడుతున్నారు. సొమ్ము తీసుకునేందుకు బ్యాంకులకు వచ్చిన వారి మనోగతం వారి మాటల్లోనే....



కర్ర సాయంతో బ్యాంకుకు వస్తున్న వృద్ధురాలు

బాబు నిర్వాహక ఫలితమే ఇది



పింఛన్ అందలేదు. వస్తున్నాం, వెళుతున్నాం. సచివాలయంకు వెళితే ఈ బ్యాంకుకు వెళ్లండని చెప్పారు. ఎండకు తిరగలేక పోతున్నాం. వలంటీర్లు లేకపోవటం వలన ఈ కష్టాలు మాకు. చంద్రబాబు నిర్వాకం వలనే మాకు ఇన్ని తిప్పలు వచ్చాయి.

–గజ్జల కొండ రాజేశ్వరి, ఏడవ వార్డు

మూడురోజులుగా తిరుగుతున్నా..



పించన్ డబ్బుల కోసం మూడురోజుల నుంచి తిరుగుతున్నా. ఇంకా చేతికి అందలేదు, ఎండలకు తిరుగలేక చస్తున్నా. వలంటీర్లు గతంలో ఇళ్లకు వచ్చి ఇచ్చేవారు. ఆ వ్యవస్థ చాలా బాగుంది. ఇప్పుడు బ్యాంకుల చుట్టూ తిరగటానికే సమయం సరిపోతోంది.

– చెంచయ్య, పరగటి చర్ల

ఇళ్లకు వచ్చి ఇస్తేనే బాగుంది



ఇళ్లకు వచ్చి ఇస్తేనే బాగుంది.
ఈ తలకాయ నొప్పి ఏమిటి. మూడురోజుల నుంచి తిరుగుతున్నా పనికాలేదు. బ్యాంకు పుస్తకం కావాలని అంటున్నారు. వలంటీర్లు ఉంటేనే బాగుంటుంది. తీసుకునేందుకు ఏ సమస్యా రాలేదు. ఇప్పడిది ఏమిటి.

–షేక్ బాష, ఎనిమిదవ వార్డు

పనులు మానుకొని తిరగాల్సి వస్తోంది



బ్యాంకులకు వచ్చి అడిగితే పింఛన్ పడలేదు అంటున్నారు. గతంలోనే బాగుంది. వెతుక్కునే పని లేదు. పనులు మానుకొని ఇక్కడకు ఎలా వచ్చేము. ఎట్లా మేం బ్రతికేది. ఇప్పటివరకు పింఛన్ అందలేదు. ఇంటికి, ఇక్కడకు తిరగలేక చస్తున్నా.

–సరోజని, తొమ్మిదవ వార్డు

వచ్చిపోవాలంటే రూ.150 ఖర్చు



ప్రతి నెలా వలంటీర్లు వచ్చి ఇంటివద్దే ఇచ్చేవారు. ఇప్పుడు బ్యాంకుకు రావాల్సి వచ్చింది. ముసలివాడిని. ఉన్న ఒక్కగానొక్క కొడుకు సున్నం పనికి పోయాడు. నేనే రూ.150లు ఖర్చుచేసి బ్యాంకు వరకు వచ్చా. పాత పద్ధతే బాగుంది. వలంటీర్లు ఉంటేనే బాగుంటుంది.

–కుంచాల అంజయ్య, కనపర్రు, నాదెండ్ల మండలం

జగనన్నను మళ్లీ గెలిపించుకుంటేనే భవిష్యత్

నరసరావుపేట రూరల్: పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందజేసి ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చిన జగనన్నను గెలిపించుకుంటేనే రాష్ట్ర ప్రజలకు బంగారు భవిష్యత్ ఉంటుందని జెడ్పీటీసీ పదముత్తం చిట్టిబాబు తెలిపారు. మండలంలోని గురవాయపాలెంలో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి 59 నెలలుగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. వైఎస్సార్ సీపీ పాలనలో ప్రతి ఇంటికి మేలు జరిగిందన్నారు. ఇంటి ముంగింటకే సంక్షేమ పథకాలు అందించారని తెలిపారు. ప్రస్తుతం పేదలకు, పెత్తందారులకు మధ్య ఎన్నికలు జరుగుతున్నాయని, ప్రస్తుతం అమలు జరుగుతున్న సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మరోసారి జగనన్న ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ మూరబోయిన సుబ్బాయమ్మ, వైస్ ఎంపీపీ యాంపాటి వెంకటప్పారెడ్డి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ తన్నీరు శ్రీనివాసరావు, మురే రవీంద్రారెడ్డి, కనకా పుల్లారెడ్డి, గ్రామ సర్పంచ్ గురగుంట్ల మాణిక్యరావు, ఎంపీటీసీ గడిపూడి ఏసుబాబు, పార్టీ నాయకులు దాసు, పేరయ్య, నాగయ్య, వేముల వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.



గురవాయపాలెంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న నాయకులు

ఆర్ఎంపీల కోర్కెలను ప్రభుత్వం పరిశీలిస్తుంది

ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి



డాక్టర్ గోపిరెడ్డిని సత్కరిస్తున్న ఆర్ఎంపీ అసోషియేషన్ ప్రతినిధులు

నరసరావుపేట: రిజిస్టర్ మెడికల్ ప్రాక్టీషనర్స్ (ఆర్ఎంపీ)లకు దివంగత వైఎస్సార్ కల్పించిన సౌకర్యాల ఏర్పాటుకు సహకరిస్తామని ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం శ్రీరస్తు కన్వెన్షన్ హాలులో నిర్వహించిన ఆత్మీయ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. తమను వైఎస్సార్ పారా మెడికల్ కమ్యూనిటీ డాక్టర్లుగా గుర్తించేందుకు ప్రతిపాదన చేశారని, తమ అసోసియేషన్‌కు జిల్లా కేంద్రంలో స్థలం కేటాయించాలని ఆర్ఎంపీలు కోరారు. తప్పకుండా మీ కోర్కెలు తీరుస్తామని, మళ్లీ అధికారంలోకి వచ్చేందుకు తమకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యశాల అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు కామిరెడ్డి శ్రీనివాసరెడ్డి, డాక్టర్ పాలూరి శ్రీనివాసరెడ్డి, డాక్టర్ గడ్డం శ్రీకాంత రెడ్డి, ఆర్ఎంపీ అసోసియేషన్ ప్రతినిధులు మంగేశ్వరరావు, నాసరయ్య పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో మాలలకు అత్యధిక ప్రాధాన్యత

నరసరావుపేట: ప్రభుత్వంలో మాలలకు తగిన ప్రాధాన్యత కల్పించి వారిని ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా పైకి తీసుకొచ్చేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషిచేశారని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం వినుకొండ రోడ్డులోని వీవీఆర్ గ్రాండ్‌లో మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు అన్నవరపు కిషోర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మాలల ఆత్మీయ సమ్మేళనంకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తమ ప్రభుత్వంలో ఎల్లప్పుడూ మాలలకు ప్రాముఖ్యత ఉంటుందన్నారు. ఎమ్మెల్యేలు, ఎంపీల సీట్లతో పాటు రాజ్యసభ సీట్లలోను వారికి మంచి ప్రాధాన్యత కలిపించటం జరిగిందన్నారు. సంక్షేమ పథకాల ద్వారా సింహభాగం అందజేశారన్నారు. వచ్చే ఎన్నికల్లో పార్లమెంటు, అసెంబ్లీ అభ్యర్థులుగా పోటీచేస్తున్న డాక్టర్ పి.అనీల్‌కుమార్ యాదవ్‌తో పాటు తనకు మద్దతు పలికి విజయం చేకూర్చాలని కోరారు. కార్యక్రమంలో రొంపిచర్ల ఎంపీపీ గడ్డం వెంకటరావు, మల్లెల అనీలా, మాల నాయకులు పాల్గొన్నారు.



మాలల ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి



ఆత్మీయ సమావేశానికి హాజరైన ఆర్ఎంపీలు

ఉధృతంగా వైఎస్సార్ సీపీ ప్రచారం

- 11వ వార్డులో ప్రచారం చేసిన డాక్టర్ గోపిరెడ్డి సుష్మితారెడ్డి
- 31వ వార్డులో పార్టీ కార్యాలయం ప్రారంభం

నరసరావుపేట: సార్వత్రిక ఎన్నికల్లో పార్లమెంటు అభ్యర్థి డాక్టర్ పి.అనిల్‌కుమార్ యాదవ్, అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ పార్టీ నాయకులు కార్యకర్తలు పట్టణంలోని పలు వార్డుల్లో శుక్రవారం విస్తృతంగా ప్రచారం చేశారు. 11వ వార్డు ఎన్నికల ప్రచారంలో డాక్టర్ గోపిరెడ్డి సతీమణి డాక్టర్ సుష్మితారెడ్డి ప్రతి గడపకి వెళ్లి జగనన్న చేసిన సంక్షేమం, అభివృద్ధి గురించి వివరించారు. రానున్న రోజుల్లో జగనన్న ప్రభుత్వం మళ్లీ తిరిగి అధికారంలోకి రావాలి అంటే వైఎస్సార్ సీపీ అధికారంలోకి తీసుకు రావాలని అన్నారు. ప్రతి ఒక్కరూ ఫ్యాను గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. అలాగే 25వ వార్డు ఇన్‌చార్జి ఏరువ కోటి రెడ్డి, పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు అచ్చి శివకోటి సారథ్యంలో నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం చేశారు. అదేవిధంగా 31వ వార్డులో ఎన్నికల కార్యాలయాన్ని పట్టణ కన్వీనర్ ఎస్.ఏ.హనీఫ్ రిబ్బన్ కట్‌చేసి ప్రారంభించారు. అభ్యర్థుల విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. కార్యక్రమాల్లో ఏపీఐఐసీ డైరెక్టర్, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి కాకుమాను సదాశివరెడ్డి, 11వ వార్డు ఇన్‌చార్జి మాగులూరి రమణా రెడ్డి, మాజీ కౌన్సిలర్ ఏలూరి సుబ్బారెడ్డి, నాయకులు, నంద్యాల మల్లికార్జున్ రెడ్డి, దుగ్గంపూడి వేమారెడ్డి, శనివారపు కష్టారెడ్డి, గంగుల వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. పార్టీ మహిళా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



11వ వార్డు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న డాక్టర్ సుష్మితారెడ్డి



31వ వార్డులో కార్యాలయం ప్రారంభిస్తున్న పట్టణ కన్వీనర్ ఎస్.ఏ.హనీఫ్

జగనన్న పాలనలోనే పేదల అభ్యున్నతి

- టీడీపీ పెత్తనందార్ల పార్టీ
- ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు
- వేర్వేరు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం



శావల్యాపురం మాట్లాడుతున్న బ్రహ్మనాయుడు



కుటుంబ సభ్యులకు హారతిపడుతున్న గ్రామస్తులు

శావల్యాపురం: పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటు పడేదీ వైఎస్సార్ సీపీ మాత్రమేనని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. ఈనెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా మండలంలోని కనమర్లపూడి, శావల్యాపురం, పోట్లూరు, కృష్ణాపురం, తుమ్మలకుంట, కొత్తలూరు తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా బొల్లా మాట్లాడుతూ పేదరిక నిర్మూలనకు పేదల సంక్షేమ పథకాలు అందాలంటే ప్రజల ఆశీస్సులతో పాటు అఖండ మెజార్టీతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించాలన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు జోడు గుర్రాల వలే పనిచేయించే సత్తా కల్గిన పార్టీ వైఎస్సార్ సీపీ అన్నారు. అర్హత కల్గియున్న వారందరికీ సంక్షేమ పథకాలు పార్టీలకు కులమతాలకు అతీతంగా మంజూరు చేసినట్లు తెలిపారు. పేదల పార్టీ వైఎస్సార్ సీపీ అని పెత్తనందార్ల పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు. చంద్రబాబు నాయుడు గతంలో 600 హామీలు ఇచ్చాడని వాటిని అమలు చేయటంతో పూర్తిస్థాయిలో విఫలం అయ్యాడన్నారు. రైతుల కు రుణ మాఫీ చేస్తామని మోసపూరిత మాటలు చెప్పి పూర్తిస్థాయిలో చేయకుండానే రైతులను నట్టేట ముంచేశారన్నారు. మళ్లీ నూతన పథకాల పేరుతో ప్రజలను మోసం చేయడానికి చంద్రబాబు నాయుడు అబద్ధాలు చెప్పి అధికారం కోసం అగచాట్లు పడుతున్నారని ఎద్దేవా చేశారు. ప్రజల బలం ఉన్న వారే నాయకుడు అవుతారన్నారు. అలాంటి ప్రజాదరణ కల్గిన నాయకుడు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి దక్కుతుందన్నారు. విద్య, వైద్యం తదితర సంక్షేమ పథకాలు ద్వారా పేదలందరూ అభ్యున్నతికి పాటు పడుతున్న ఏకైక ప్రభుత్వం వైఎస్సార్ సీపీ అన్నారు. టీడీపీ నాయకులు మాటలు చెప్పటం మినహా అభివృద్ధి చేయటం చేతకాదన్నారు. టీడీపీకి ఓటు వేస్తే ప్రస్తుతం పేదలకు అందుతున్న సంక్షేమ పథకాలు నిలుపుదల అవుతాయన్నారు. మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు తన 10 సంవత్సరాల పరిపాలనలో నియోజకవర్గంలో ప్రజలు చెప్పుకో తగిన అభివృద్ధి పనులు చేయలేకపోవటం సిగ్గు చేటన్నారు. రానున్న సార్వత్రిక ఎన్ని కల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎంపీ అభ్యర్థి అనిల్‌కుమార్ యాదవ్, ఎమ్మెల్యేగా నన్ను నియోజకవర్గ ప్రజలు అఖండ మెజార్టీతో గెలిపించాలన్నారు. అనంతరం శావల్యాపురం మాజీ సర్పంచ్ జుజ్జురి ఐరామమూర్తి ఇటీవల పార్టీలో చేరిన సందర్భంగా ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

కుటుంబ సభ్యుల ప్రచారం

వినుకొండ(నూజెండ్ల): సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు గెలుపును కాంక్షిస్తూ ఆయన కుటుంబ సభ్యులు వినుకొండ మండలం ఉమ్మడివరం గ్రామంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ ఎమ్మెల్యే బొల్లా వినుకొండ నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని కరపత్రాల రూపంలో అందజేశారు. బ్రహ్మనాయుడు కుమార్తె మణికుమారి, అల్లుడు గంగాధర్ ప్రచారంలో పాల్గొన్నారు.

బొల్లాను మరోసారి గెలిపించాలి

ఈపూరు: సార్వత్రిక ఎన్నికల సందర్భంగా మండలంలోని ఇనిమెళ్ల గ్రామంలో ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు గెలుపును ఆకాంక్షిస్తూ వైఎస్సార్ సీపీ యువనేత బొల్లా గిరిబాబు ఎన్నికల ప్రచారాన్ని శుక్రవారం నిర్వహించారు.

సంక్షేమ ప్రభుత్వాన్ని గెలిపించండి

బొల్లాపల్లి: సార్వత్రిక ఎన్నికల ప్రచార యాత్రలో భాగంగా ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు మండలంలోని రేమిడిచర్ల, మాలపాడు, బండ్లమోటు, వెల్లటూరు గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. వైఎస్సార్ సీపీ అభ్యర్థుల గెలుపు కోసం ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి జేజే లు పలుకుతున్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఈ ఐదేళ్లల్లో చేసిన సంక్షేమ అభివృద్ధి గురించి వివరిస్తూ ముందుకు సాగారు.

‘ఉమ్మడి’గా కదలివచ్చి...



ఉమ్మడివరం గ్రామంలో వైఎస్సార్ సీపీ శ్రేణులు ఉమ్మడిగా కదలివచ్చి పెద్ద ఎత్తున చేపట్టిన ప్రచారం అందరిలోనూ జోష్ తెచ్చింది. పార్టీ అభిమానులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు జెండాలు చేతపట్టుకుని నృత్యాలు చేస్తూ ప్రచారం సాగించారు. జగనన్న పాలనలో అందిన పథకాలు, ఒనగూరిన లబ్ధి వారు కరపత్రాల రూపంలో అందజేస్తూ ముందుకు సాగారు.

–వినుకొండ (నూజెండ్ల)

టీడీపీకి ఓటేస్తే సంక్షేమ పథకాలు గల్లంతు

- వైఎస్సార్‌సీపీ చిలకలూరిపేట ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివ నాగమనోహర్
- పార్టీ నాయకులతో కలిసి ముమ్మరంగా ఎన్నికల ప్రచారం



ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న కావటి మనోహర్ నాయుడు



సొలసలో ప్రచారం చేస్తున్న కావటి మనోహర్ నాయుడు

యడ్లపాడు: కూటమి నేతలు చంద్రబాబు, పవన్‌ల మాటలు నమ్మి టీడీపీకి ఓటేస్తే సంక్షేమ పథకాలన్నీ గల్లంతవుతాయని వైఎస్సార్‌సీపీ చిలకలూరిపేట ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివనాగ మనోహర్ నాయుడు చెప్పారు. మండలంలోని సొలస గ్రామంలో శుక్రవారం రాత్రి ఆయన పర్యటించారు. పార్టీ నాయకులు కావటికి బ్రహ్మరథం పట్టారు. గ్రామంలోని వృద్ధుల్ని, దివ్యాంగుల్ని, మహిళలను ఆప్యాయంగా పలకరిస్తూ స్థానిక సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం ప్రచార విజయరథంపై పార్టీ శ్రేణులతో ఎక్కి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా కావటి మనోహర్ నాయుడు మాట్లాడుతూ యుగయుగాల నుంచి పెత్తందార్ల చేతుల్లోనే అధికారం ఉందని, తరతరాలుగా వారి వారసత్వంలోనే అది కొనసాగుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ పెత్తందారీ వ్యవస్థకు స్వస్తి పలకాలన్నారు. సచివాలయం వలంటీర్ల ఏర్పాటు చేసి నేరుగా మీ ఇంటి ముంగిటికే సంక్షేమ పాలను తీసుకువచ్చిన గొప్ప నాయకుడు సీఎం జగన్ అని కొనియాడారు. కూటమి పేరితో వచ్చే టీడీపీ పెత్తందార్ల వ్యవస్థకు స్వస్తి పలకాలన్నారు. ప్రగతి సారధి జగనన్నకే పట్టం కట్టాలన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై తమ రెండు ఓట్లు వేసి నరసరావుపేట ఎంపీ అభ్యర్థి పి.అనిల్‌కుమార్ యాదవ్, చిలకలూరిపేట ఎమ్మెల్యేగా తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు ఘంటా శంకర్, మాజీఎంపీపీ ఎంవీబాలచంద్రారెడ్డి, ఎంపీపీ ఝాన్సీ సాగర్, గ్రామపార్టీ అధ్యక్షుడు పాలూరి శ్రీనివాసరెడ్డి, నాయకులు మద్దూరి శివరామ కోటిరెడ్డి, సంజీవ రెడ్డి, రాజశేఖరరెడ్డి, బాపతు ఎరుగూటి వేణుగోపాలరెడ్డి, బ్రహ్మరెడ్డి, నాగిరెడ్డి, గుండ్లకుంట కోటి రెడ్డి, నాగార్జునరెడ్డి, సుంకిరెడ్డి పుల్లారెడ్డి ఎస్టీ, ఎస్సీ, మైనార్టీ విభాగాల నాయకులు పాల్గొన్నారు.

కావటి మనోహర్ నాయుడు శాలివాహనుల అభ్యున్నతి వైఎస్సార్ సీపీతోనే

చిలకలూరిపేట: శాలివాహనుల్ని, వడియరాజుల్ని ఎస్టీ జాబితాలో చేర్చి వారికి రిజర్వేషన్ కల్పించి ఆదుకుంటామని 2014 ఎన్నికల సమయంలో టీడీపీ అధినేత చంద్రబాబు అబద్ధపు హామీలిచ్చి వంచించారని వైఎస్సార్‌సీపీ చిలకలూరిపేట ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివనాగ మనోహర్ నాయుడు విమర్శించారు. పట్టణంలోని బ్యాంకు కాలనీలో కుమ్మర, శాలివాహన, ప్రజాపతుల సంఘం నియోజకవర్గ స్థాయి ఆత్మీయ సమావేశం శుక్రవారం జరిగింది. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కావటి మనోహర్ నాయుడు మాట్లాడుతూ చంద్రబాబు కుమ్మర్లను, వడియ రాజులను ఎస్టీ జాబితాలో చేర్చుతామంటూ వారిని ఓటు బ్యాంకుగా మలుచుకొని దారుణంగా వంచించారని వెల్లడించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఏపీ మత్స్యకార కార్పొరేషన్ చైర్మన్ కొండూరు అనిల్‌బాబు మాట్లాడుతూ 2019కి ముందు బీసీలకు రాష్ట్రంలో ఎలాంటి ప్రాధాన్యత లేదన్నారు. ఆ తర్వాత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టాక బీసీ ల్లోని వివిధ కులాలకు ప్రాధాన్యత నిస్తూ 56 కార్పొరేషన్లను ఏర్పాటు చేసి వారి అభ్యున్నతికి కృషి చేశారన్నారు. కార్యక్రమానికి ఏపీ కుమ్మర యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు గొల్లపల్లి లలిత్ ప్రజాపతి అధ్యక్షత వహించారు.